www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | గురువారం 18, డిసెంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 207 | పేజీలు: 08 | వెల: 5/

## జీహెచ్ఎంసీ వార్డుల డీలిమిటేషన్

**గడువును 19 వరనకు పొడిగించిన హైకోర్టు**

**జనాభా సంఖ్య, మ్యాపులను డొమైన్‌లో ఉంచాలని ఆదేశం**




హైదరాబాద్,డిసెంబర్ 17(వార్త వేదిక సూర్య): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీ వార్డుల డీలిమిటేషన్ ప్రక్రియపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. డిసెంబర్ 17తో ముగిసే అభ్యంతరాల సమర్పణ గడువును మరో రెండు రోజులు అంటే డిసెంబర్ 19 వరకు పొడిగిస్తూ ఆదేశించింది. పిటిషనర్ల న్యాయవాదులు మూడు రోజులు పొడిగించాలని కోరగా, డెడ్‌లైన్ దగ్గరపడటంతో రెండు రోజులు సరిపోతాయని హైకోర్టు పేర్కొంది. అదనంగా, వార్డుల వారీగా జనాభా సంఖ్యతో పాటు మ్యాప్‌లను 24 గంటల్లోపు పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని

మిగతా 2లో..



## ప్రధాని నరేంద్ర మోదీకి అరుదైన గౌరవతం

● ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం

న్యూఢిల్లీ,డిసెంబర్17 (వార్త వేదిక సూర్య): భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం వరించింది. అదిస్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌లో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆ దేశ ప్రధాని డాక్టర్ అబి అహ్మద్ అలీ.. 'ది గ్రేట్ ఆనర్ ఆఫ్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా' అవార్డుతో మోదీని సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతీయులందరి తరఫునా ఈ అవార్డు స్వీకరిస్తున్నానన్నారు. భారత్-ఇథియోపియా బంధాలను పటిష్ఠం చేసేందుకు సహకరించిన ఎందరో భారతీయులకు ఇది గుర్తింపు అభివర్ణించిన మోదీ.. ఆ దేశ ప్రధాని అబీ అహ్మద్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. మోదీ.. తన తొలి ద్వైపాక్షిక పర్యటనలో భాగంగా ఇథియోపియా రాజధాని అదిస్ అబాబా చేరుకున్నారు. అంతకముందు.. విమానాశ్రయంలో ఆయనకు అబీ అహ్మద్ అలీ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇరు దేశాల ప్రధానుల మధ్య పరస్పర ప్రయోజనకర

మిగతా 2లో..

## హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి

● ద్రౌపది ముర్మకు స్వాగతం పలికిన గవర్నర్, డిప్యూటి సింఎం



హైదరాబాద్,డిసెంబర్ 17(వార్త వేదిక సూర్య): శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు చేరుకున్నారు. హకీంపేట ఎయిర్‌పోర్టులో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క తదితరులు ఆమెకు స్వాగతం పలికారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డిసెంబర్ 17 నుంచి 22 వరకు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. హకీంపేట, అల్వాల్, బొలారం, తిరుమలగిరి, కార్ఖానా ప్రాంతాల్లో వాహనాల డైవర్షన్ కొనసాగుతుంది. రాష్ట్రపతి పర్యటన ముగిసే వరకు డ్రోన్లు, పారా గ్లైడర్స్, మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఎగురవేతపై నిషేధం. 18న సికింద్రాబాద్ లోని రాష్ట్రపతి నిలయంలో ఆమె విశ్రాంతి తీసుకుంటారు. 19న రామోజీ ఫిలిమ్ సిటీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు హాజరవుతారు. పలు అభివృద్ధి శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేస్తారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో పాల్గొంటారు. 21న రాష్ట్రపతి నిలయంలో ప్రముఖల కోసం 'ఎట్ హోమ్', పౌరుల భేటీలో పాల్గొంటారు. 22న సాయంత్రం ప్రత్యేక విమానంలో తిరిగి ఢిల్లీకి బయలుదేరుతారు.

## స్పీకర్ ప్రసాద్ కుమార్ పంచతంత్రం

● ఆ ఐదుగురు పార్టీ మారినట్లు రుజువు లేదు

● తెల్లం, బండ్ల, గూడెం, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి బిఆర్ఎస్ సభ్యులే

● అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ స్పీకర్ సంచలన తీర్పు




హైదరాబాద్,డిసెంబర్ 17(వార్త వేదిక సూర్య): ఎమ్మెల్యేలు పార్టీ మారానడానికి ఎలాంటి ఆధారాలు లేవు.. అందువల్ల వారిని అనర్హులుగా ప్రకటించలేమని తెలంగాణ తెలంగాణ స్పీకర్ ప్రసాద్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ తీర్పు వెలువరించారు. తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీపై దాఖలైన అనర్హత

మిగతా 2లో..

## ఢిల్లీలోనే సీఎం రేవంత్ మకాం

● అక్కడే ఉండడంతో రాజకీయంగా చర్చలు



హైదరాబాద్,డిసెంబర్17(వార్త వేదిక సూర్య): తెలంగాణ సీఎం రేవంత్ హస్తినలో మూడు రోజుల నుంచి మకాం వేశారు. ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్ళడం కొత్తకాదు, పార్టీ పెద్దలు, కేంద్ర మంత్రుల్ని కలవడమూ కొత్త కాదు.. మరి ఇప్పుడే ఎందుకు ప్రత్యేకంగా అక్కడే ఉ ఒడిపోవడంపై సర్వత్రా చర్చ సాగుతోంది. ఫుట్‌బాల్ స్టార్ మెస్సీ హైదరాబాద్ టూర్ ముగిసిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్ళిపోయారు. మ్యాచ్ చూడ్డానికి వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో కలిసి ఉప్పల్ స్టేడియం నుంచే నేరుగా ఢిల్లీ వెళ్ళిపోయారు. ఓట్‌చోరీ అంటూ 14న అక్కడ రామ్ లీలా మైదానంలో పార్టీ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ ముఖ్యులతో కూడా భేటీ అయ్యారు.

మిగతా 2లో..

## ఢిల్లీ కాలుష్యంపై మరోమారు సుప్రీం సీరియస్

● టోల్ ప్లాజాలు మూసేయాలని ఆదేశం



న్యూఢిల్లీ,డిసెంబర్17(వార్త వేదిక సూర్య): దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యం ముప్పు తిప్పలు పెడుతోంది. స్వచ్ఛమైన గాలి లేక నరకయాతన పడుతున్నారు. బయటకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. నగర వాసులు ఆందోళనలు చేపడుతున్నారు. ఇంకోవైపు పార్లమెంట్ వేదికగా విపక్ష నాయకులు కూడా పోరాటం చేస్తున్నారు. అయినా కూడా సమస్యకు పరిష్కారం దొరకడం లేదు. తాజాగా ఈ వ్యవహారంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం కూడా సీరియస్ అయింది. కాలుష్యాన్ని నియంత్రించడానికి అధికారులు ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు పూర్తిగా విఫలమయ్యాయంటూ మందలించింది. టోల్ ప్లాజాల దగ్గర ట్రాఫిక్ రద్దీ, పెరుగుతున్న వాయు కాలుష్యానికి తీవ్రమైన ఆందోళన కలిగించే అంశాలుగా పేర్కొంది. తక్షణమే టోల్ ప్లాజాలను మూసేయాలని ఆదేశించింది. తాత్కాలిక నష్టాలను పౌర సంస్థతో

మిగతా 2లో..



## పంచాయితీ ఎన్నికల్లో సింబల్ ఉంటే దుమ్ము రేగేది

● రెండేళ్లలోనే ఈ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత

● గెలిచిన సర్పంచ్‌ల సన్మానంలో మాజీమంత్రి శ్రీనివాసగౌడ్

మహబూబ్‌నగర్, (వార్త వేదిక సూర్య): రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. ఈ ప్రభుత్వంతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని మండిపడ్డారు. బుధవారం మహబూబ్‌నగర్‌లో పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, వార్డు మెంబర్లను మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి ఆయన సన్మానించారు. అనంతరం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు కాంగ్రెస్ పార్టీ ఒకటి, రెండు మించి సర్పంచ్ స్థానాలను గెలవ లేదన్నారు. తమ పార్టీ అభ్యర్థులకు సింబల్ ఉంటే అధిక స్థానాలు కైవసం చేసుకునే వాళ్లమని చెప్పారు. గ్రామాలకు వచ్చే నిధులు ఎవ్వరు ఆపలేరని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఓటమి పాలయ్యే సరికి.. ఆ పార్టీ ఎమ్మెల్యేలు బెదిరింపులకు దిగారన్నారు. ఎమ్మెల్యేలు చెప్పే మాటలు అబద్ధమని పేర్కొన్నారు.
రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన జోస్యం చెప్పారు.

మిగతా 2లో..

## ముగిసిన పంచాయితీ సమరం

● మూడు విడతల్లో ఎన్నికలు పూర్తి

● మూడో విడతలోనూ కాంగ్రెస్ ఆధిక్యం

● బలమైన ప్రతిపక్షంగా పోటీ ఇచ్చిన బిఆర్ఎస్

● 22న సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ప్రమాణం

● పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా ముగించిన ఈసీ





హైదరాబాద్,డిసెంబర్ 17(వార్త వేదిక సూర్య): తెలంగాణలో మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ మద్దతుదారులు పైచేయి సాధించారు. మొత్తం 4,158 స్థానాల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి ఆధిక్యాన్ని చాటారు. భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, జగిత్యాల, జయశంకర్ భూపాల్‌పల్లి, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నాగర్ కర్నూల్, నల్గొండ, నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, కామారెడ్డి, ఖమ్మం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. రాత్రి 7 గంటల వరకు కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవాలతో కలిపి 1564, భారత రాష్ట్ర సమితి 756, భాజపా 134, ఇతరులు 339 సర్పంచ్ స్థానాల్లో గెలు పొందారు. మూడో దశ ఎన్నికల కోసం 182 మండలాల్లో మొత్తం 4,159 గ్రామ పంచాయతీలకు నోటిఫికేషన్ వెలువడగా... అందులో 11 సర్పంచి పదవులకు నామినేషన్లు దాఖలు కాలేదు. 394 పదవులు ఏకగ్రీవమయ్యాయి. రెండు పంచాయితీల్లో ఎన్నికలపై న్యాయస్థానం స్టే విధించింది. మిగిలిన 3,752 సర్పంచి పదవులకు బుధవారం పోలింగ్ జరిగింది. ఉదయం 7నుంచి 1 గంటవరకు పోలింగ్ జరగగా, 2 గంటల నుంచి కౌంటింగ్ మొదలు పెట్టారు. పలు గ్రామాల్లో ఇంకా కౌంటింగ్

మిగతా 2లో..

## అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్యం ఖూనీ

● ఫిరాయింపు ఎమ్మెల్యేల తీర్పుపై కెటిఆర్

● రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారన్న హరీష్ రావు



హైదరాబాద్,డిసెంబర్ 17(వార్త వేదిక సూర్య): ఐదుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ సాక్షిగా ఇవాళ ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ పార్టీ నిలువునా ఖూనీ చేసిందని విమర్శించారు. దేశ అత్యున్నత న్యాయస్థానాల పైనే కాదు.. చివరికి రాజ్యాంగంపై కూడా రాహుల్ గాంధీకి ఏమాత్రం గౌరవం లేదని మరోసారి తేలిపోయిందని అన్నారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇంటికి వెళ్లి మరీ సీఎం రేవంత్ పార్టీ ఫిరాయింపులకు తెరతీసిన నాటి నుంచి నేటి స్పీకర్ నిర్ణయం

మిగతా 2లో..

## మీ ప్రజాస్వామ్య ప్రయాణం అభినందనీయం

● సింహాల గడ్డపై అడుగిడడం... సొంత గడ్డపై ఉన్నట్లుంది

● ఇథియోపియా పార్లమెంటులో మోడీ ప్రసంగం

న్యూఢిల్లీ,డిసెంబర్ 17(వార్త వేదిక సూర్య): ఇథియోపియా ప్రజాస్వామ్య ప్రయాణాన్ని ప్రధాని మోడీ ప్రశంసించారు. 140 కోట్ల భారతీయ ప్రజల తరఫున స్నేహపూర్వక సోదరభావ శుక్షాకాంక్షలు తెలిపారు. ఇరుదేశాల జాతీయ గీతాలు.. ప్రజల్లో మాతృభూమి పట్ల గర్వాన్ని, దేశభక్తినీ ప్రేరేపిస్తాయని కొనియాడారు.
ఇథియోపియా పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ.. ఆ దేశ పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సింహాల దేశంలో అడుగుపెట్టడం పట్ల తన సొంత గడ్డపైనే ఉందన్న భావన కలుగుతోందన్నారు. తన స్వస్థలమైన

మిగతా 2లో..



## రాజేంద్రనగర్‌లో హైకోర్టు భవన నిర్మాణం

● పనుల పురోగతిని పరిశీలించిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ

హైదరాబాద్,డిసెంబర్ 17(వార్త వేదిక సూర్య): రాష్ట్ర ప్రభుత్వం రాజేంద్రనగర్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నూతన హైకోర్టు భవన నిర్మాణ పనులను రోడ్లు మరియు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్లు రాజేశ్వర్ రెడ్డి, లింగారెడ్డి క్షేత్రస్థాయి ఇంజనీర్లు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు మరియు కన్‌స్టలెంట్లు పాల్గొన్నారు. పనుల పురోగతిని సమీక్షించిన అనంతరం, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంబంధిత అధికారులకు మరియు సంస్థలకు కీలక ఆదేశాలను జారీ చేశారు. సుమారు రూ. 2583.00 కోట్లు వ్యయంతో 36.52 లక్షల చదరపు

మిగతా 2లో..



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# దేశీయ క్యాబ్ భారత్ ట్యాక్సీ

## జనవరి 1నుంచి ఢిల్లీలో ప్రారంభం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 17(వార్త వేదిక సూర్య):** ఉబర్, ఓలా, ర్యాపిడో వంటి ప్రైవేటు సంస్థలకు దీటుగా కేంద్ర సహకార శాఖ ఆధ్వర్యంలో దేశంలో తొలిసారిగా సహకార క్యాబ్ సేవలు ప్రారంభం కాబోతున్నాయి. 'భారత్ ట్యాక్సీ' పేరుతో వస్తున్న ఈ సేవలు వచ్చే నెల నుంచి ప్రారంభం కాబోతున్నాయి. తొలుత దేశ రాజధాని ఢిల్లీలో జనవరి 1వ తేదీ నుంచి ఈ సేవలను




అందుబాటులోకి తెస్తున్నట్టు కేంద్రం తాజాగా ప్రకటించింది. ఆ తర్వాత ఈ యాప్ సేవలను దేశ వ్యాప్తంగా అందుబాటులోకి తేనున్నారు. ఇందులో ఆటో, క్యాబ్, బైక్ సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. ఈ సేవలకు సంబంధించి అన్ని ఏర్పాట్లూ పూర్తయినట్లు వెల్లడించింది. ఈ భారత్ ట్యాక్సీ యాప్ ఆండ్రాయిడ్, ఐవోఎస్ రెండింటిలోనూ అందుబాటులో ఉంటుంది. యూజర్లు తమ మొబైల్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఇదివరకు ఉన్న క్యాబ్ ఛార్జీల నుంచి ప్రయాణికులకు ఉపశమనం కలిగించేలా.. ఎలాంటి సర్వీస్ ఛార్జీలు లేకుండానే ఈ సేవలను పొందే అవకాశముంది. సుమారు 56 వేల మంది డ్రైవర్లు భారత్ ట్యాక్సీ యాప్‌లో రిజిస్టర్ చేసుకున్నట్లు కేంద్రం తెలిపింది. ఈ సేవల్లో రైడ్ ద్వారా వచ్చే ఆదాయం మొత్తాన్ని డ్రైవర్లకే చెల్లిస్తారు. అతి తక్కువ నామినల్ రుసుముతో డ్రైవర్లు ఈ ప్లాట్‌ఫాంలో పనిచేయవచ్చని తెలిపింది.

## ప్రధాని నరేంద్ర మోదీకి
# అరుదైన గౌరవతం

(మొదటి పేజీ తరువాయి)

విస్తృత స్థాయి ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. థియోపియాకు వెళ్లడానికి ముందు జోర్డాన్ దేశంలో పర్యటించారు మోదీ. ఆ దేశ రాజధాని అమ్మాన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. రానున్న ఐదేళ్లలో భారత్–జోర్డాన్ ద్వైపాక్షిక వాణిజ్య బంధాన్ని రెట్టింపు చేసి 500 కోట్ల డాలర్ల స్థాయికి చేరుకునేలా ప్రయత్నం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశ ఆర్థికాభివృద్ధిలో భాగస్వామ్యం వహించి లబ్ది పొందాలని ఆ దేశ వాణిజ్య సంస్థలను కోరారు మోదీ. ఈ కార్యక్రమంలో ఆ దేశ యువరాజు హుసేన్ సహా వాణిజ్య, పరిశ్రమల శాఖల విభాగాధిపతులు పాల్గొన్నారు.

# స్పీకర్ ప్రసాద్ కుమార్ పంచతంత్రం

(మొదటి పేజీ తరువాయి)

పిటిషన్లను కొట్టి వేస్తూ కీలక నిర్ణయం ప్రకటించారు. ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్టు ఆధారాలు చూపలేకపోయారని తీర్పులో పేర్కొన్నారు. అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని, సాంకేతికంగా ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు భారత రాష్ట్ర సమితిలోనే ఉన్నట్టు స్పష్టం చేశారు. మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలు చేయగా.. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేశారు. దానం నాగేందర్, కడియం శ్రీహరిపై దాఖలైన పిటిషన్లకు సంబంధించిన విచారణ ఇంకా పూర్తి కాలేదు. అనర్హత పిటిషన్లపై సభాపతి త్వరగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ఈనెల 19న మరోమారు విచారణ జరగనుంది. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేసిన సభాపతి.. బుధవారం ఐదుగురికి సంబంధించి తీర్పు ఇచ్చారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలే యాదయ్య, సంజయ్ కుమార్‌కు సంబంధించి గురువారం తీర్పు వెలువడనుంది. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కీలక తీర్పునిచ్చారు. ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. వారిపై అనర్హత వేటు వేసేందుకు తగిన ఆధారాలు లేవని స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. పార్టీ మారినట్లు సరైన ఆధారాలు చూపలేదని తీర్పు సందర్భంగా స్పీకర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కడియం శ్రీహరి, దానం నాగేందర్, కాలె యాదయ్య, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎం సంజయ్ కుమార్ లు తమ పార్టీ తరఫున గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి మారారని, వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు ఇచ్చారు. ఈ విషయంలో స్పీకర్ ఆలస్యం చేస్తుండటంతో.. బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరి పిటిషన్లపై పలు దఫాలుగా విచారించిన సుప్రీం ధర్మాసనం.. డిసెంబర్ 18వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. సుప్రీంకోర్టు సూచన మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్..బుధవారం ఐదుగురు ఎమ్మెల్యేల కేసులో తీర్పును వెలువరించారు.పార్టీ ఫిరాయింపుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేసిన పిటిషన్లను స్పీకర్ కొట్టేశారు. ఇక, మిగిలిన వారిలో ముగ్గురు ఎమ్మెల్యేలకు సంబంధించిన కేసులో గురువారం నాడు తీర్పు వెలువరించనున్నారు. మరో ఇద్దరు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలను ఇంకా విచారించాల్సి ఉంది. వీరికి స్పీకర్ నోటీసులు జారీ చేసినప్పటికీ.. ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వలేదు. వీరి విషయంలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది సస్పెన్స్‌గా మారింది.

# ఢిల్లీ కాలుష్యంపై మరోమారు సుప్రీం సీరియస్

(మొదటి పేజీ తరువాయి)

భర్తీ చేసుకోవచ్చని సూచించింది. కాలుష్య నియంత్రణ కోసం తాత్కాలిక లేదా స్వల్ప కాలిక చర్యలు కాకుండా దీర్ఘకాలిక ప్రణాళిక అవసరం అని భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఢిల్లీ ప్రభుత్వం పాఠశాలలను మూసివేయడం, ఆన్‌లైన్ తరగతులను అనుమతించడంపై సవాళ్లు సహా పిల్లలపై కాలుష్యం ప్రభావంపై దాఖలైన పిటిషన్లను విచారించిన కోర్టు.. జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. ఇటువంటి చర్యలు తాత్కాలిక ఉపశమనం కల్పించడానికి ఉద్దేశించిన మధ్యంతర విధాన నిర్ణయాలు అని పేర్కొంది. శీతాకాలంలో పాఠశాలలు 10 నుంచి 15 రోజులు మూసివేయబడతాయని ధర్మాసనం తెలిపింది. ఏ కారణంతోనైనా ఎటువంటి బలవంతపు చర్యలు తీసుకోకూడదని ధర్మాసనం పేర్కొంది. ఢిల్లీ ప్రభుత్వం తరపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి మాట్లాడుతూ.. పాత వాహనాలు కాలుష్య స్థాయిలను మరింత దిగజారుస్తున్నాయని తెలిపారు.

# పంచాయితీ ఎన్నికల్లో సింబల్ ఉంటే దుమ్ము రేగేది

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ సర్పంచ్‌లు గెలుపొందిన గ్రామాలకు నిధులు ఇవ్వకుండా ఆ ఊర్లోకి ఎమ్మెల్యేలు అడుగు పెట్టగలరా? అంటూ ప్రశ్నించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో సైతం బీఆర్ఎస్ సత్తా చాటాలంటూ ప్రజలకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. గెలిచే అభ్యర్థులను బరిలో నిలబెట్టి కలిసికట్టుగా పని చేద్దామని పార్టీ కేడర్‌కు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ జిల్లాకు రెండేళ్లలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదంటూ పెదవి విరిచారు. మన జిల్లాకు అన్నం పెట్టేది పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్ట్ అని గుర్తు చేశారు. గత రెండేళ్లుగా ఈ ప్రాజెక్టును నిలిపేశావరంటూ రేవంత్ ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు.ఈ సన్మాన సభకు భారీ ఎత్తున కేడర్ రావడం బట్టి చూస్తే.. బీఆర్ఎస్ పార్టీకి పూర్వవైభవం రాబోతుందనడానికి ఇదే నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సభకు వచ్చిన క్యాడర్‌ను చూస్తే.. తన కడుపు నిండిపోయిందని చెప్పారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన వార్డు మెంబర్లు, సర్పంచ్‌లకు ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఓటమి పాలైన అభ్యర్థులు ఎవ్వరూ బాధపడ వద్దంటూ సూచించారు.

బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక మీరే సర్పంచ్‌లుగా ఉంటారన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎవ్వరు సంతోషంగా లేరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను ముఖ్యమంత్రి అవుతానంటే.. జిల్లాలోని మొత్తం 12 స్థానాలను నుంచి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించారని గుర్తు చేశారు. కానీ ఈ జిల్లాకు సీఎం రేవంత్ చేసిందేమీ లేదన్నారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్ట్ ముందుకు కదలడం లేదని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో పని చేసినట్టుగానే అసెంబ్లీ ఎన్నికల్లో పని చేయాల్సి ఉందంటూ కేడర్‌కు పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి అన్ని విధాలా కృషి చేద్దామని పార్టీ నేతలకు ఆయన సూచించారు.

# జీహెచ్ఎంసీ వార్డుల డీలిమిటేషన్

(మొదటి పేజీ తరువాయి)

జీహెచ్ఎంసీకి ఆదేశించింది. ఇది ప్రజలు అభ్యంతరాలు సమర్పించడానికి సహాయపడుతుందని కోర్టు అభిప్రాయ పడింది. సెన్సస్ కమిషనర్ ఇచ్చిన డిసెంబర్ 31 డెడ్‌లైన్ గురించి అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపించారు. జీహెచ్ఎంసీ పరిధిని విస్తరించి 150 నుంచి 300 వార్డులకు పెంచుతూ డిసెంబర్ 9న ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అయింది. దీనిపై వెల్లువలా అభ్యంతరాలు వస్తున్న నేపథ్యంలో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ప్రక్రియలో పారదర్శకత లేకపోవడం, సరిహద్దులు అశాస్త్రీయంగా ఉండటం వంటి ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆదేశాలతో డీలిమిటేషన్ ప్రక్రియ మరింత పారదర్శకంగా సాగే అవకాశం ఉంది. ప్రజలు తమ అభ్యంతరాలు సమర్పించుకోవడానికి అదనపు సమయం లభించింది. ముఖ్యంగా అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంట్ స్థానాలు, మున్సిపల్ వార్డులు వంటి ఎన్నికల యూనిట్ల సరిహద్దులను జనాభా మార్పుల ఆధారంగా సర్దుబాటు చేయడం చేస్తారు.

జనాభా పెరిగితే లేదా తగ్గితే, ప్రతి ఎన్నికల ప్రాంతంలో ఓటర్ల సంఖ్య సమానంగా ఉండేలా చూడటం,ఒక వార్డులో జనాభా చాలా పెరిగితే, దాన్ని రెండు వార్డులుగా విభజించి సరిహద్దులు మార్చడం చేస్తారు.

# ఢిల్లీలోనే సిఎం రేవంత్ మకాం

(మొదటి పేజీ తరువాయి)

ఇక మంగళవారంనాడు సోనియాగాంధీ, ఇద్దరు కేంద్ర మంత్రులతో కూడా సమావేశమయ్యారు. అంతవరకు బాగానే ఉన్నా? సీఎం ఇన్ని రోజులు ఢిల్లీలో ఉండటం మీదనే రకరకాల అనుమానాలు, చర్చలు వస్తున్నాయి. వాస్తవానికి సోమవారం ఉదయమే ఆయన హైదరాబాద్ తిరిగి వస్తారని అంతా భావించారు. అలా కాకుండా మూడు రోజులు ఢిల్లీలో మకాం వేశారంటే?ఏదో జరిగిపోతోందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే రాహుల్ కూడా అక్కడ లేదు. ఆయన జర్మనీ పర్యటనకు వెళ్లారు. సీఎం ఢిల్లీ టూర్‌కు ముందే మాట్లాడిన పీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్ క్యాబినెట్ పునర్ వ్యవస్థీకరణకు కసరత్తు జరుగుతోందని ప్రకటించారు. దీంతో ఆ విషయమై సీరియస్‌గా వర్కౌట్ చేయడం కోసమే ముఖ్యమంత్రి ఇన్నాళ్ళు ఢిల్లీలో ఉన్నారా అన్నది కూడా అనుమానమే. ఇదే అయితే రాహుల్ ఉంటేనే ఇది ముందుకు సాగుతుంది. అదే సమయంలో మరిన్ని అనుమానాలు కూడా ఉన్నాయి . హైదరాబాద్ రవీంద్రభారతిలో సోమవారం నాడు దివంగత గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ జరిగింది. ఆ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి వస్తున్నట్టు చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల దాకా ఇదే మాట వినిపించింది. ఎస్పీ బాలు విగ్రహాన్ని సీఎం ఆవిష్కరిస్తారని అనుకున్నా కానీ జరగలేదు. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో సీఎం రాకపోవడానికి.. ఢిల్లీ మీటింగ్స్‌కు మించిన ప్రత్యేక కారణాలు వేరే ఉన్నాయా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని రవీంద్ర భారతిలో పెట్టడాన్ని వ్యతిరేకించారు కొందరు తెలంగాణ కవులు. రాష్ట్ర గీతంగా ఉన్న జయ జయ జయహే తెలంగాణ పాటను అప్పట్లో పాడటానికి ఎస్పీబీ నిరాకరించారని, అలాంటి గాయకుడి విగ్రహం ఇక్కడ ఎందుకంటూ.. పృథ్వీ లాంటి తెలంగాణా ఉద్యమకారులు అభ్యంతరం చెప్పారు. ఇది మెల్లిగా పెరిగి వివాదాస్పద స్థాయికి చేరుకుంది. అందుకే ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్ విగ్రహావిష్కరణకు దుమ్మా కొట్టారన్నది కొందరి విశ్లేషణ. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి శ్రీధర్ బాబును పంపించి తాను మాత్రం కావాలనే ఢిల్లీలో పార్టీ పెద్దలు, కేంద్ర మంత్రులతో షెడ్యూల్ పెట్టుకున్నారని అనుమానించే వాళ్ళు సైతం ఉన్నారు. మంగళవారంనాడు ఢిల్లీలో బిజీ షెడ్యూల్‌లోనే ఉన్నారు సీఎం. పార్టీ పెద్ద సోనియాగాంధీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ని కలిసి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు సహకరించమని విజ్ఞప్తి చేశారు. మొత్తం 105 స్కూల్స్ పెట్టాలనుకుంటున్నందున వీటి కోసం తీసుకునే రుణాలను ఎఫ్ఆర్బీఎం నుంచి మినహాయించాలని నిర్మలను కోరారు సీఎం. తర్వాత కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసి రాష్ట్రంలో ఐఐఎం ఏర్పాటుకు కావాల్సిన 200 ఎకరాల భూమిని గుర్తించామని చెప్పారు. అనుమతులు మంజూరు చేస్తే అవసరమైన వసతులు కల్పిస్తామని కూడా వివరించారు. ఇకపోతే బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు వచ్చారు. ఆమెకు డిప్యూటి సిఎం భట్టి స్వాగతం పలికారు. షెడ్యూల్ ప్రకారం సిఎం రేవంత్ రెడ్డి స్వాగతించాలి. కానీ ఢిల్లీలోనే ఉండిపోవడంతో రాలేకపోయారు. ఎవరి అనుమానాలు ఎలా ఉన్నా.. ఈ మూడ్రోజులు అక్కడే ఎందుకు మకాం వేశారన్న దానిపై అనుమానాలు కలుగుతూనే ఉన్నాయి.

# అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్యం ఖూనీ

(మొదటి పేజీ తరువాయి)

వరకూ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని అడుగడుగునా అపహాస్యం చేస్తూనే ఉందని కేటీఆర్ విమర్శించారు. అభివృద్ధి కోసం పార్టీ మారినట్టు సాక్షాత్తు ఫిరాయింపు ఎమ్మెల్యేలే అనేక సార్లు ప్రకటించినా వారిని కాపాడటం రాహుల్ రెండు నాల్కల ధోరణికి నిదర్శనమని అన్నారు. కేవలం ఫోటోలకు ఫోజులిచ్చేందుకు చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకుని తిరిగితే సరిపోదని.. తండ్రి చేసిన చట్టాన్నే గౌరవించలేని అసమర్థ నాయకుడిగా రాహుల్ గాంధీ చరిత్రలో మిగిలిపోతారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెండేళ్ల పాలనా వైఫల్యాలపై పంచాయతీ ఎన్నికల్లో పల్లెపల్లెనా వెల్లువెత్తుతున్న ప్రజావ్యతిరేకతకు భయపడే కాంగ్రెస్ పార్టీ బై ఎలక్షన్స్ అంటే జంకుతోందని కేటీఆర్ అన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్య తీసుకోకుండా వెనకడుగు వేయడానికి ప్రధాన కారణం ఇదేనని తెలంగాణ సమాజానికి స్పష్టంగా అర్థమైపోయిందని విమర్శించారు.

గోడ దూకిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను తాత్కాలికంగా కాపాడినట్టు కాంగ్రెస్ అనుకున్నా.. ప్రజాక్షేత్రంలో వారిని ఎమ్మెల్యే పదవికి అనర్హులుగా ఆయా నియోజకవర్గాల ప్రజలు ఎప్పుడో ప్రకటించేశారని తెలిపారు.

ఈ వ్యవహారంపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో రాజ్యాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కారని ఆరోపించారు. సేవ్ ది కానిస్టిట్యూషన్ అంటూ రాహుల్ గాంధీ ఢిల్లీలో ఉపన్యాసాలు ఇస్తారని.. కానీ ఆచరణలో మాత్రం ఆ నినాదం మాటలకే పరిమితమైందని ఆరోపించారు. ఆచరణలో రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని చెప్పారు. ప్రజాస్వామ్య సూత్రాలను తీవ్రంగా దెబ్బతీసిన ఈ ఘటనలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడింది. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో రాజ్యాంగం స్పష్టంగా నిర్దేశిరచిన యాంటీ–డిఫెక్షన్ నియమాలను పూర్తిగా పక్కన పెట్టి.. అధికార పార్టీకి అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం.

ఇది రాజ్యాంగాన్ని కాలరాయడమే. ఇది ఎంతో సిగ్గుచేటు. ప్రజాస్వామ్యానికి చెరగని మచ్చ అని అన్నారు. స్పీకర్ తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని మాజీ ఎంపి వినోద్ కుమార్ అన్నారు. స్వయంగా ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో అభివృద్ధి కోసం పార్టీ మారినట్లు చెప్పారు. కానీ ఇవాళ స్పీకర్ మాత్రం పార్టీ మారలేదు అని చెప్పడం ఎంత వరకు కరెక్ట్. 10వ షెడ్యూల్‌లో రాజ్యాంగ సవరణ చేయాలి. పార్లమెంట్‌లో వెంటనే పార్టీ ఫిరాయింపులపై ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు.

# మీ ప్రజాస్వామ్య ప్రయాణం అభినందనీయం

(మొదటి పేజీ తరువాయి)

గుజరాత్ కూడా సింహాలకు నిలయం కావడమే ఇందుకు కారణమని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ ప్రసంగించిన పార్లమెంట్లలో ఇది 18వది కావడం



విశేషం.ఈ సందర్భంగా.. భారత జాతీయ గేయమైన 'వందేమాతరం', ఇథియోపియా జాతీయ గేయం రెండూ మాతృభూమిని తల్లిగా సూచిస్తాయని మోదీ అభివర్ణించారు. మన వారసత్వం, సంస్కృతి, ప్రకృతి అందాల పట్ల గర్వపడటమే కాకుండా.. దేశాన్ని పరిరక్షించేందుకు అవి మనల్ని ప్రేరేపిస్తాయని మోదీ పేర్కొన్నారు. తనకు లభించిన ఇథియోపియా అత్యున్నత పౌర పురస్కారాన్ని వినయంతో స్వీకరిస్తున్నట్టు తెలిపారు. భారతీయుల తరఫున ఈ గౌరవాన్ని చేతులు జోడించి దేశ గౌరవాన్ని చాటుకున్నారాయన. ఇరు దేశాల మధ్య సాంస్కృతిక సారూప్యతలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు. ఇథియోపియాలో అతిపెద్ద విదేశీ పెట్టుబడిదారులలో భారతీయ కంపెనీలూ ఉన్నాయని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇరు దేశాలూ అభివృద్ధి చెందుతున్న దేశాలు కాబట్టి పరస్పర సహకారం అందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ద్వైపాక్షిక సంబంధాన్ని వ్యూహాత్మక భాగస్వామ్యంగా వృద్ధి చేయాలని తాము నిర్ణయించుకున్నట్టు పేర్కొన్నారు. ఈ రెండు దేశాలు వాతావరణంతో పాటు స్ఫూర్తినీ పంచుకుంటాయని ఈ సందర్భంగా మోదీ తెలిపారు.

# ముగిసిన పంచాయితీ సమరం

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగుతోంది. మూడు దశలతో పంచాయితీ సమరం ముగిసింది. గ్రామాల్లో కొత్త సర్పంచ్‌లు ఎన్నికయ్యారు. ఈ నెల 22న సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు ప్రమాణం చేస్తారు. దీంతో గ్రామాల్లో పాలన ప్రారంభం కానుంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మూడో దశ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్, మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది. గడువు ముగిసే సమయానికి క్యూలైన్‌లో ఉన్న ఓటర్లందరికీ అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. ఈ మూడో దశలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,752 సర్పంచ్ స్థానాలకు, 28,410 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. అయితే.. మధ్యాహ్నం 1 గంటల వరకు 80.78శాతం పోలింగ్ నమోదయ్యింది. సర్పంచ్ ఎన్నిక ఫలితాలను అధికారికంగా ప్రకటించిన వెంటనే, తదుపరి ప్రక్రియగా ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహించారు. సర్పంచ్ ఫలితం తేలిన తర్వాత, నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, వారి సమక్షంలో ఉప సర్పంచ్ ఎన్నికను పూర్తి చేసారు. మెజారిటీ గ్రామాల్లో కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి.

# చౌటుప్పల్ మండలం విజేతలు వీరే..

**చౌటుప్పల్, (వార్త వేదిక సూర్య):**

**కాంగ్రెస్............09**
**బి ఆర్ ఎస్.......08**
**బిజెపి.............04**
**స్వతంత్ర - 01**
**ఏకగ్రీవం - 03(కాంగ్రెస్)**

01.తూప్రాన్ పేట - బి ఆర్ ఎస్ - బక్కతాట్ల రాధిక
02.మల్కాపురం - బి ఆర్ ఎస్ - నిరంజన్ గౌడ్
03. ఖైతాపురం - కాంగ్రెస్ - రామలింగేశ్వర రెడ్డి
04.ఎల్లంబావి - (ఏకగ్రీవం) కాంగ్రెస్ - గంజి వనజ కృష్ణ
05.ఏళ్ళగిరి - (ఏకగ్రీవం) కాంగ్రెస్ - రెక్కల మహేందర్ రెడ్డి
06. కొయ్యలగూడెం - బీజేపీ - కైరంకొండ స్వప్న
07. దేవలమ్మ నాగారం- కాంగ్రెస్ - సురుగు గౌరీ
08. పిపల్ పహాడ్ - కాంగ్రెస్ - పులనిగారీ అశ్విని
09.అల్లపురం - బి ఆర్ ఎస్ - టేకుల మంజుల
10.ఏనగంటి తండ- బి ఆర్ ఎస్ - రాజు
11.మసీదు గూడెం - కాంగ్రెస్ - మర్రి వంశీధర్ రెడ్డి
12. పెద్ద కొండూరు - బి ఆర్ ఎస్ - ఇస్తారీ యాదవ్
13. చిన్న కొండూరు - కాంగ్రెస్ - తీగుళ్ల చంద్రయ్య
14. మందోల గూడెం - బీజేపీ - తంగెళ్ల వెంకటేశం
15. కుంట్లగూడెం - బి ఆర్ ఎస్ - నరేష్
16. నేలపట్ల - కాంగ్రెస్ - గంగాపురం వసంత
17.జై కేసారం...
18. ఎస్. లింగోటం - కాంగ్రెస్ - ప్రదీప్ జీ
19. పంతంగి...బి ఆర్ ఎస్ - కాకి శ్రీలత
20. అంకిరెడ్డి గూడెం. - బిఆర్ఎస్ - సుర్వీ మల్లేష్
21.ఆరేగూడెం - స్వతంత్ర - ఎనెపల్లి ధనలక్ష్మి వెంకటరెడ్డి
22.గుండ్ల బావి - బిజెపి - నందగిరి వెంకటేష్
23. కాట్రేవ్ - బీజేపీ - బోయ మహేంద్ర మణి
24.చింతలగూడెం - కాంగ్రెస్ - ముక్కు అంజిరెడ్డి
25.దామెర - (ఏకగ్రీవం) కాంగ్రెస్ - సాథిరి శ్రీధర్..
26. ధర్మోజి గూడెం - కాంగ్రెస్ - జువ్వి నరసింహ

# స్పీకర్ తీర్పు రాజ్యాంగ విరుద్ధం

## హైకోర్టులో సవాల్ చేస్తాం: బిఆర్ఎస్

**హైదరాబాద్,డిసెంబర్ 17(వార్త వేదిక సూర్య):** ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీర్పు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందని, ఆయన నిర్ణయంపై హైకోర్టుకు వెళ్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, కె.సంజయ్ తెలిపారు. ఇది స్పీకర్ నిర్ణయం కాదని, జూబ్లీహిల్స్ ప్యాలెస్ రాజు నిర్ణయమని విమర్శించారు. స్పీకర్‌ను ముఖ్యమంత్రి ఇబ్బంది పెడుతున్నారని సంజయ్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ప్యాలెస్ రాజు నుంచి ఎప్పుడో జడ్జిమెంట్ వచ్చిందని, ఆర్డర్ కాపీ జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుంచి వచ్చిందని సంజయ్ విమర్శించారు. ట్రెజరీ బెంచ్‌కి టాయిలెట్ దగ్గరగా ఉంటుందని కాంగ్రెస్ వాళ్ళ పక్కన కూర్చున్నామని తమ ఎమ్మెల్యేలు చెబుతున్నారని సంజయ్ అన్నారు. 'మా వాదనలు పట్టించుకోకుండా ఏకపక్షంగా తీర్పునిచ్చారు. స్పీకర్ తీరు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉంది. తీర్పు కాపీని అధ్యయనం చేసి హైకోర్టుకు వెళ్తామ'ని సంజయ్ తెలిపారు. ట్రిబ్యునల్ చైర్మన్‌గా ఉన్న స్పీకర్ తీర్పును వ్యతిరేకిస్తున్నామని, స్పీకర్‌రాజ్యాంగానికి, చట్టానికి లోబడి ఉండాలని ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. స్పీకర్ పూర్తిగా విఫలమయ్యారని, స్పీకర్ తీర్పుపై జనాలు నవ్వుకుంటున్నారని, వ్యవస్థలపై ఉన్న నమ్మకం పోయిందని అన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారితే ఉప ఎన్నికలు వస్తాయా అని సీఎం అన్నారని, తాజాగా స్పీకర్ జడ్జిమెంట్ కూడా సీఎం మాటలలాగానే ఉందని విమర్శించారు.

## రాజేంద్రనగర్‌లో హైకోర్టు
# భవన నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్న హైకోర్టు భవనం రాష్ట్ర ఐకానిక్ బిల్డింగ్ లా ఉండాలని, అధికారులు అందుకు తగ్గట్టుగా మనసుపెట్టి పనిచేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించిన విషయాన్ని ఈ





సందర్భంగా గుర్తు చేశారు. పనుల్లో జాప్యం కలగకుండా ఉండటానికి, కన్‌స్టలెంట్లు డ్రాయింగ్ షెడ్యూల్‌ను ముందుగానే అందించాలి. దీనివల్ల కాంట్రాక్ట్ సంస్థ అవసరమైన సిబ్బందిని, యంత్రాలను మరియు సామగ్రిని సిద్ధం చేసుకోవడానికి వీలవుతుంది. కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని కాంట్రాక్ట్ సంస్థను ఆదేశించారు.'నుల పురోగతిపై శాఖా పరమైన అధికారులు కన్‌స్టలెంట్ మరియు కాంట్రాక్టర్‌తో తరచుగా సమీక్షా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జ్యుడీషియల్ అధికారుల సూచనల మేరకు సవరించిన ఎలాన్లను వెంటనే సిద్ధం చేసి అనుమతులు తీసుకోవాలని కన్‌స్టలెంట్లను ఆదేశించారు. అలాగే, జోన్ 2కి సంబంధించిన అటవీ శాఖ అనుమతులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ చీఫ్ ఇంజనీర్‌కు సూచించారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## 3వ విడత పంచాయతీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ జెడ్పిటిసి దంపతులు



**మోత్కూరు, డిసెంబర్ 17 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలంలోని అనాజీపురంలో మాజీ జెడ్పిటిసి దంపతులు గోరుపల్లి శారద సంతోష్ రెడ్డి గోరుపల్లి శారద సంతోష్ రెడ్డి మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బుధవారం ఉదయం పోలింగ్ ప్రారంభమైన కొద్దిసేపటికే ఓటు వేశారు.

## భవన నిర్మాణ కార్మికుడు నామ వీరస్వామి ఆకాల మృతి : సిఐటియు సంతాపం

**మోత్కూరు, డిసెంబర్ 17 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు పట్టణ కేంద్రంలోని సుందరయ్య కాలనీకి చెందిన మండల భవన నిర్మాణ కార్మికుడు నామ వీరస్వామి మంగళవారం రాత్రి అకాల మృతి చెందారు. ఆయన ఆకాల మృతి పట్ల బుధవారం నాడు భవన నిర్మాణ కార్మిక సంఘం మోత్కూరు పట్టణ (సి.ఐ.టి.యు) ఆధ్వర్యంలో వీరస్వామి భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎస్.కే. శ్రీను కార్యదర్శి కూరేళ్ల నర్సింహ్మా. సి.ఐ.టీ.యు జిల్లా నాయకులు బొల్లు యాదగిరి, గడ్డం లక్ష్మయ్య, కందుకూరి నర్సింహ్మా చామకూరి వెంకటేష్, రవి, భాను తదితరులు పాల్గొన్నారు.



## మోత్కూరు మండలంలో 90.10శాతం

**మోత్కూరు, డిసెంబర్ 17 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలంలో 10 గ్రామ పంచాయతీ లకు బుధవారం జరిగిన ఎన్నికల్లో 90.10 ఓటింగ్ శాతం నమోదైందని మండల పరిషత్ అధికారులు తెలిపారు.

## సదర్శాపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి గెలుపు

**మోత్కూరు, డిసెంబర్ 17 (వార్త వేదిక సూర్య):** గ్రామ పంచాయితీ 3 విడత ఎన్నికల్లో మోత్కూరు మండలం సదర్శాపురం గ్రామ



సర్పంచ్‌గా కాంగ్రెస్ రెబెల్ అభ్యర్థి మునుకుంట్ల నీలకంఠం తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి వర్రే హరి ప్రసాద్‌పై 113 ఓట్లతో విజయం సాధించారు.


## అనాజీపురం గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ అభ్యర్థి బీసు వెంకటయ్య విజయం

**మోత్కూరు, డిసెంబర్ 17 (వార్త వేదిక సూర్య):** మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా బుధవారం జరిగిన ఎన్నికల్లో మోత్కూరు మండలం అనాజీపురం గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన బీసు వెంకటయ్య తన సమీప అభ్యర్థి చిందిక్రింది చంద్రమౌళిపై 673 ఓట్లతో భారీ మెజార్టీతో గెలుపొందారు. తన విజయానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎమ్మెల్యే మందుల సామేల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



## ముషిపట్లలో కాంగ్రెస్ విజయం

**మోత్కూరు, డిసెంబర్ 17 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం ముషిపట్ల గ్రామ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పైళ్ల నర్సిరెడ్డి 406 ఓట్లతో తన సమీప అభ్యర్థి నోముల బుగ్గరాములు లపై విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎమ్మెల్యే మందుల సామేల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.







# మహాత్మా గాంధీజీ ఒక రాజకీయ పార్టీ నేత కాదు భారతదేశ జాతిపిత

### ప్రపంచానికి శాంతి అహింస సిద్ధాంతాలకు రూపకర్త : పోత్నక్

**యాదాద్రి భువనగిరి బ్యూరో, డిసెంబర్ 17 (వార్త వేదిక సూర్య):** ఈరోజు కేంద్ర ప్రభుత్వం మహాత్మ గాంధీజీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చి ప్రధానమంత్రి మోడీ వికసిత్ భారత్ రోజువారి యోజన గా పేరు పెడుతూ పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టడాన్ని పట్ల యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎస్వీ హోటల్లో సామాజిక ఆర్యవైశ్య వ్యాపార సీనియర్ సిటిజన్ అఖిలపక్ష రాజకీయ పార్టీల తో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది ఇట్టి సమావేశానికి ఆర్యవైశ్య నాయకులు మంచికంటి కృష్ణమూర్తి రాచమల్ల రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ పాల్గొని మాట్లాడుతూ గత యూపీఏ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజల కొరకు ప్రతిరోజు పని దొరికే విధంగా గ్రామాలలోనే పనిచేసుకునేటట్లుగా మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తీసుకొని వచ్చి గ్రామాలలో తండాలలో గూడాలలో అక్కడి ప్రజలు అక్కడనే పని చేసుకుని జీవనం కొనసాగేటట్లుగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం పేరు మార్చాలని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో తీర్మానాన్ని ప్రవేశపెట్టడం నిరసిస్తూ జాతిపిత మహాత్మా గాంధీ గారి పేరును తొలగించడం విరమించుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించడం జరిగింది అదేవిధంగా మహాత్మా గాంధీ గారి పేరు తొలగించినట్లయితే అంచలవారిగా ఉద్యమాన్ని గ్రామస్థాయి నుండి దేశ స్థాయి వరకు సామాజిక ఆర్యవైశ్య వ్యాపార సీనియర్ సిటిజన్ అఖిలపక్ష రాజకీయ పార్టీలతో ఉద్యమం చేపడుతామని అన్నారు సమావేశంలో తీర్మానాలు మహాత్మా గాంధీ రాజకీయ పార్టీ నేతకాదు, జాతిపిత ప్రపంచ శాంతి దూత, శాంతి అహింసా సిద్ధాంతమే మహాత్మా గాంధీ గారు, జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు, గాంధీ విగ్రహాల వద్ద సామాజిక ఆర్యవైశ్య వ్యాపార సీనియర్ సిటిజన్ రాజకీయ పార్టీ నేతలతో దేశ రాష్ట్ర స్థాయిలో ఉద్యమాన్ని నిర్మాణం చేపట్టడం, పోస్టు కార్డు ఉద్యమం, సంతకాల సేకరణతో పాటు రాష్ట్ర గవర్నర్ కు రాష్ట్రపతికి పంపాలని తీర్మానం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపార వేత్త దిడ్డికాడి నర్సింగ్ రావు, సీనియర్ జర్నలిస్ట్ సొల్లేటి గోవర్ధన చారి, కూరెళ్ళ జనార్ధన్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ సోమచంద్రగుప్త వాసవి క్లబ్ అధ్యక్షులు బిద్యాల మహేష్, సేవాలాల్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ పట్టణ అధ్యక్షులు దాకూరి ప్రకాష్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వనం రాజు బెల్దే ఆనంద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రంగా కృష్ణ ఎండి అతార్ హనుమంతరావు బచ్చు నాగేందర్ గుప్తా బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి రిటైర్డ్ ఉద్యోగస్తులు కృష్ణారెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణంపై విస్తృత స్థల పరిశీలన

### - కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**ఎల్ బి నగర్, డిసెంబర్ 17(వార్త వేదిక సూర్య):** హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి బుధవారం జాతీయ రహదారి విస్తరణ శాఖ, ట్రాఫిక్ పోలీస్ విభాగం అధికారులు ఇంజినీరింగ్ శాఖ నిపుణులతో కలిసి హయత్ నగర్ జాతీయ రహదారిపై డిపో సమీపంలో ప్రతిపాదిత ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి అనువైన ప్రదేశాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, రహదారి వెడల్పు, పాదచారుల రాకపోకలు, వేగంగా పెరుగుతున్న వాహనాల ఒత్తిడి మరియు సమీపంలోని బస్టాండ్-డిపో కారణంగా ఏర్పడుతున్న ప్రమాదకర పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేశారు.

ఈ ప్రాంతంలో ట్రాఫిక్ తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న వేళ, రహదారి దాటే పాదచారులు ప్రాణాలను పణంగా పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయని వారు అధికారులకు వివరించగా, ఇటీవలి రోజుల్లో వినాయక నగర్ కాలనీ వద్ద రోడ్డు దాటుతుండగా ఐశ్వర్య అనే మెడికల్ విద్యార్థిని దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన ఘటన ఈ ప్రాంతంలో భద్రతా చర్యలు ఎంత అత్యవసరమో మరోమారు స్పష్టమయ్యాయి. ఈ పరిస్థితుల్లో



పాదచారుల ప్రాణరక్షణ కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం అత్యవసరమని స్పష్టం చేసిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, ప్రాజెక్టు ఆమోదం నుండి నిర్మాణం ప్రారంభం వరకు ప్రతి దశను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించడంతో



పాటు, ఎఫ్ ఓ బి పూర్తయ్యే వరకు తాత్కాలిక భద్రతా చర్యలను అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ రోడ్ విస్తరణ అధికారులు డి ఈ శ్రీకాంత్, వనస్థలిపురం టాపిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గట్టు మల్లు నాయకులు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మూడవ విడత ఎన్నికలు సమాప్తం...

### 92.56 శాతం పోలింగ్ నమోదు

**యాదాద్రి భువనగిరి బ్యూరో, డిసెంబర్ 17 (వార్త వేదిక సూర్య):** జిల్లాలో మూడవ విడత ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. బుధవారం జిల్లాలోని మండలంలో జరిగిన మూడవ విడుత ఎన్నికల సందర్భంగా... 92.56 శాతం పోలింగ్ నమోదు అయ్యిందన్నారు.

జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.మూడవ విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ, కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది, పోలింగ్ అధికారులు సమన్వయంతో సమర్ధవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. మొదటి, రెండవ ,మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు, వారి ప్రతినిధులు కానీ ఎవ్వరు విజయోత్సవ ర్యాలీలు, బహిరంగ సమావేశాలు, ఊరేగింపులు జరుపుకోవద్దని,గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలు పూర్తి అయినా కూడా, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను జారీ చేసే వరకు కోడ్ అమలులో ఉంటుందని తెలిపారు.నియమ నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని అన్నారు.



# మోత్కూరు మండలంలో కాంగ్రెస్ హవా..

### ఏడు గ్రామపంచాయతీలల్లో ఘన విజయం

**మోత్కూరు, డిసెంబర్ 17 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలంలో 10 గ్రామపంచాయతీలకు బుధవారం నిర్వహించిన మూడో విడత సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. హోరాహోరీగా సాగిన ఎన్నికల పోరులో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేసిన అభ్యర్థులు మొత్తం7 గ్రామపంచాయతీలల్లో ఘన విజయం సాధించి తమ రాజకీయ బలాన్ని చాటుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ పనక బండ, రాగిబావి రెండు స్థానాల్లో విజయం సాధించగా, ఒక గ్రామ పంచాయతీ (పాలడుగు) స్వతంత్ర అభ్యర్థి ఖాతాలోకి వెళ్లింది .దాచారం గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి కర్నె జ్యోతి 750 ఓట్ల అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించి మండలంలో రికార్డు సృష్టించారు. అనాజిపురం గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి బీసు వెంకటయ్య 673 ఓట్లతో భారీ మెజార్టీతో ప్రత్యర్థులను చిత్తు



చేయడంతో పాటు మండలంలో 2వ టాఫ్ నిలిచారు. ముషిపట్ల గ్రామంలో పైళ్ల నర్సిరెడ్డి 400 ఓట్ల మెజార్టీతో మండలం లో 3 వ టాఫ్ సర్పంచ్‌గా నిలిచి రు దత్తప్పగూడెం గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి గుండు యాదగిరి 200 ఓట్ల మెజార్టీతో గెలుపొందగా, పాటిమట్ల గ్రామంలో బండ రమ విజయరెడ్డి 41 ఓట్ల మెజార్టీతో సర్పంచ్‌గా అతి స్వల్పంగా నిలిచారు. సదర్శాపురం గ్రామంలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి మునుకుంట్ల నీలకంఠ 113 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అలాగే పొడిచేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బల పర్చిన జిట్ట సైదులు 361 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందుతూ సంచలనం సృష్టించారు. పాలడుగు గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి అంతటి భగవంత్ 168 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. పనకబండ గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి లోతుకుంట రేణుక 81 ఓట్ల మెజార్టీతో గెలుపొందగా, రాగిబావి గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి మెండు శ్రీవాణి 126 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. బీఆర్ఎస్ పార్టీ రెండు గ్రామపంచాయతీల్లో తన ఉనికిని చాటుకుంది.

# గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి : సిపిఐ

**వలిగొండ, డిసెంబర్ 17 (వార్త వేదిక సూర్య):** వలిగొండ మండలంలోని నర్సాపురం గ్రామ శాఖ స్థానిక సంస్థల ఎన్నికల సమీక్ష సమావేశం బుధవారం ఓర్సు స్వామి అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి పాల్గొని మాట్లాడుతూ నర్సాపురం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా చివరగా బిఆర్ఎస్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించి గెలుపుకు కృషి చేసింది. ఈ గ్రామంలో అనేకమైన సమస్యలు ఉన్నందున వాటిని పరిష్కరించాలని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కావటి మంజుల ఉప్పలయ్య దృష్టికి పలు సమస్యలను తీసుకొచ్చారు. భీమలింగం కాల్వ ద్వారా సాగునీరు అందించేందుకు కృషి చేయాలి. బలహీన వర్గాల గృహాల సర్టిఫికెట్లు పంపిణీ చేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమావేశ అనంతరం నూతనంగా ఎన్నికైన కావటి మంజుల ఉప్పలయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్లంకి మహేష్, మారోజు నరసింహాచారి, వడ్డేపల్లి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.





## పనకబండలో బి.ఆర్.ఎస్ విజయం

మోత్కూరు, డిసెంబర్ 17 (వార్త వేదిక సూర్య): మోత్కూరు మండలం పనక బండ గ్రామ సర్పంచ్ బి.జే.పి పర్చిన బి.ఆర్.ఎస్. అభ్యర్థి లోతుకుంట రేణుకబిఅనిల్ ఓట్లతో తన సమీప అభ్యర్థి నకిరేకంటి సైదమ్మ రామ నర్సయ్యపై 81 ఓట్లతో విజయం సాధించారు. తన నమ్మకంతో గెలిపించిన బి.ఆర్.ఎస్, బి.జే.పి నాయకులకు రేణుక బి అనిల్ కృతజ్ఞతలు తెలిపారు.

## పాడిచేడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జిట్ట సైదులు విజయం

మోత్కూరు, డిసెంబర్ 17 (వార్త వేదిక సూర్య): మండలంలోని పాడిచేడు గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జిట్ట సైదులు తన సమీప బి.ఆర్ ఎస్ అభ్యర్థి మెట్టు వీరస్వామి పై 300 పైగా



విజయం సాధించారు. తన విజయానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగాల సత్యనారాయణకు సైదులు కృతజ్ఞతలు తెలిపారు.


## ఓటు హక్కు వినియోగించుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి

మోటకొండూరు,డిసెంబర్ 17 (వార్త వేదిక సూర్య): యాధాద్రి భువనగిరి జిల్లాలో మూడో విడత గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యేల్లంల సంజీవ రెడ్డి మోటకొండూరు మండలంలోని తమ సొంత గ్రామమైన చామాపూర్ గ్రామంలో ఓటు హక్కు వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు బారి మెజారిటీతొ గెలుస్తారని అన్నారు.గెలిచిన ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు.




## ఎమ్మెల్యే బిర్లా ఐలయ్యని కలిసిన జేతురం తండా నూతన పాలకవర్గం

యాదాద్రి, డిసెంబర్ 17 (వార్త వేదిక సూర్య): బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలోని జేతురం తండా గ్రామపంచాయతీ లో నూతనంగా ఎన్నికైనటువంటి గ్రామ పంచాయతీ సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ మరియు పాలకవర్గం వార్డు



సభ్యులు భూక్య శ్రీనివాస్ నాయక్, నునావత్ మంజుల రవి నాయక్, భూక్య నరేందర్ నాయక్, భూక్య బద్రి,బనోత్ విజయ, నో తన నివాసంలో మర్యాదపూర్వం కలిసి ఎమ్మెల్యే గారు సన్మానించి అభినందించారు, మీ యొక్క గ్రామ అభివృద్ధికి నా యొక్క పూర్తి సహకారం ఉంటుందని గౌరవ ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో తుర్కపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి గారు,గ్రామ శాఖ నూనావత్ బాలు నాయక్, మహేందర్ నాయక్, భాస్కర్ నాయక్,నవీన్ నాయక్ పాల్గొన్నారు.

విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

యాదాద్రి భువనగిరి: యాదగిరిగుట్ట, యాదగిరిగుట్ట టౌన్, యాదగిరిగుట్ట రూరల్, బొమ్మలరామారం, గుండాల, అడ్డగూడూరు, ఆలేరు, భువనగిరి, భువనగిరి రూరల్, బీబీనగర్, తిరుమలగిరి, స్వర్ణగిరి దేవాలయం, రాజాపేట మండలాల విలేకర్లు కావలెను.

నల్లగొండ : చిట్యాల, నార్కట్‌పల్లి, కనగల్, తిప్పర్తి, మిర్యాలగూడ, మిర్యాలగూడ రూరల్, మాల్, మర్రిగూడెం, చింతపల్లి, గుర్రంపోడు, కోదాడ, సూర్యాపేట, నకిరేకల్, కట్టంగూర్, హుజూర్‌నగర్, మఠంపల్లి, త్రిపురారం, చందంపేట, దిండి మండలాలలో రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

## మణికొండ బాల్ బ్యాట్మెంటన్ అధ్యక్షుడు రామ్ మోహన్‌కు బంగారు పతకం

మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 17 (వార్త వేదిక సూర్య): గుంటూరులో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్ షార్ట్‌పుట్ చాంపియన్‌షిప్-2025 పోటీల్లో మణికొండ బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ అధ్యక్షుడు రామ్ మోహన్ పాల్గొని బంగారు పతకాన్ని సాధించారు. ఈ విషయాన్ని మణికొండ బాల్ బ్యాట్మెంటన్ ముఖ్య సలహాదారు అందె లక్ష్మణ్ రావు తెలిపారు. ఈ విజయం ద్వారా రామ్ మోహన్‌కు 2026లో రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు (నేషనల్స్) ఎంపిక కావడం ఆనందకరమని ఆయన పేర్కొన్నారు. రాబోయే జాతీయ పోటీల్లో కూడా రామ్ మోహన్ మరిన్ని పతకాలు సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.





## మణికొండలో దోమల నిర్మూలనకు చర్యలు

### - డ్రోన్‌తో మందు పిచికారీ

మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 17 (వార్త వేదిక సూర్య): మణికొండలో దోమల సమస్యపై స్థానికులు చేపట్టిన ఉద్యమానికి స్పందనగా సంబంధిత మునిసిపల్ అధికారులు కదిలివచ్చారు. నెక్నంపూర్ పెద్ద చెరువు పరిసర ప్రాంతాల్లో దోమల నివారణ చర్యల్లో భాగంగా డ్రోన్ ద్వారా దోమల మందు పిచికారీ చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల్ల ధనరాజ్, ముఖ్య కార్యదర్శి గుట్టమీది నరేందర్, యువజన విభాగం అధ్యక్షుడు సంగం శ్రీకాంత్, స్పోర్ట్స్ విభాగం అధ్యక్షుడు భాను చందర్‌లతో పాటు స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు కందాడ ప్రవీణ్, ఎర్రోళ్ల నరేశ్, బండి శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## మైలార్‌దేవ్‌పల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు బీజేపీ డివిజన్ అధ్యక్షులు గోద పాండు యాదవ్ కుర్చీల అందజేత

మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 17 (వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు సహకరించే అవకాశం తనకు లభించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. తమ డివిజన్ పరిధిలోని పాఠశాలల్లో విద్యార్థులను ఉన్నత శిఖరాలను




ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి చేసిన విజ్ఞప్తి మేరకు బీజేపీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు గోద పాండు యాదవ్ పాఠశాలకు అవసరమైన కుర్చీలను అందచేశారు. ఈ సందర్భంగా గోద పాండు యాదవ్ మాట్లాడుతూ "గురు బ్రహ్మ, గురు విష్ణు, గురు దేవో మహేశ్వర" అనే భావనను ప్రస్తావిస్తూ, గురువులకు సేవ చేయడం, సహాయం చేయడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. అధిరోహించే విధంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. పాఠశాల అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. అలాగే పాఠశాలకు మంచి పేరు తీసుకురావడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని మరోసారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు రమేష్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## అంతంపేట గ్రామ సర్పంచ్‌కు సన్మానం

గట్టుప్పల, డిసెంబర్ 17 (వార్త వేదిక సూర్య): అంతంపేట గ్రామ సర్పంచ్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి చందా శ్రీలత వెంకటేశం పలు వార్డు సబ్యులు గెలుపొందడంతో బుధవారం మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం వారిని కలిసి సన్మానించారు పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్యులు, నాయకులు, కార్యకర్తలు బీజేపి పార్టీ నాయకులు, కార్యకర్తలందరికి ధన్యవాదాలు తెలిపారు.

కార్యక్రమంలో అంతంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు ఐతరాజు హనుమంతు, ఆంబోతు జబ్బార్ లాల్, బ్రహ్మచారి, ఆంబోతు భీమానాయక్, బీమనపల్లి మల్లేశ్, మాతంగి నరేందర్,శిర్రపు శేఖర్ రెడ్డి, నర్సింగ్ కృష్ణయ్య, జంపాల రాంచంద్రం చిలుకూరి అంజయ్య, పున్న కిశోర్, బావండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.




## రాగిబావి సర్పంచ్ అభ్యర్థిగా మెండు శ్రీవాణి చంద్రశేఖర్ రెడ్డి విజయం..

మోత్కూరు, డిసెంబర్ 17 (వార్త వేదిక సూర్య): మండలంలోని రాగి బావి గ్రామానికి చెందిన సిపిఎం బలపర్చిన బి.ఆర్ ఎస్. సర్పంచ్ అభ్యర్థి మెండు శ్రీవాణి,బి చంద్రశేఖర్ రెడ్డి తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి గంట పద్మ వెంకట్ రెడ్డి 126 ఓట్లతో విజయం సాధించారు. తన విజయానికి సహకరించిన నాయకులకు కార్యకర్తలకు, మిత్రపక్షమైన సిపిఎం పార్టీ నాయకులకు శ్రీవాణి చంద్రశేఖర్ రెడ్డి దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.



## పాలడుగులో బిఆర్ఎస్ బలపర్చిన స్వతంత్ర అభ్యర్థి అంతటి భగవంత్ ఘన విజయం

మోత్కూరు, డిసెంబర్ 17 (వార్త వేదిక సూర్య): మోత్కూరు మండలం పాలడుగు గ్రామ సర్పంచ్ పోటీచేసిన స్వతంత్ర అభ్యర్థి అంతటి భగవంత్ కు బి.ఆర్.ఎస్. పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. బుధవారం నాడు జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో భగవంత్ 168 ఓట్లతో. తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి యాస నర్సిరెడ్డి పై ఘన విజయం సాధించారు. తనకు సహకరించిన బి.ఆర్.ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, తన వెంట నడిచిన కాంగ్రెస్ కార్యకర్తలకు గ్రామస్తులకు బీసీ సంఘం నాయకులకు భగవంత్ కృతజ్ఞతలు తెలిపారు.



## పాటిమాట్ల కాంగ్రెస్ అభ్యర్థి బండ రమావిజయ్ రెడ్డి విజయం..

మోత్కూరు, డిసెంబర్ 17 (వార్త వేదిక సూర్య): మండలంలోని పాటిమట్ల. గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిగా బండ రమబివిజయ్ రెడ్డి తన సమీప అభ్యర్థి గిరగాని ఉమాబి శ్రీనివాస్ పై 41



ఓట్లతో విజయం సాధించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన గెలుపు సహకరించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, ఎమ్మెల్యే మందుల సామేల్ కు రమ కృతజ్ఞతలు తెలిపారు.


## దాచారంలో కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజార్టీతో ఘన విజయం

మోత్కూరు, డిసెంబర్ 17 (వార్త వేదిక సూర్య): మండలంలోని దాచిన గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థిగా కర్నే జ్యోతిబిబి వీరేశం 750 ఓట్లతో నా సమీప అభ్యర్థి చిల్లర లింగమ్మపై ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు జ్యోతి కృతజ్ఞతలు తెలిపారు.



## దత్తప్పగూడెం గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థిగా గుండు యాదగిరి విజయం

మోత్కూరు, డిసెంబర్ 17 (వార్త వేదిక సూర్య): మండలంలోని దత్తప్పగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిగా గుండు యాదగిరి తన సమీప అభ్యర్థి లోకసాని ఉదయ్ కుమార్ రెడ్డి 200 పైగా. విజయం సాధించారు. విజయానికి సహకరించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు, యాదగిరి కృతజ్ఞతలు తెలిపారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





# డెలిమిటేషన్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం మహానగరాన్ని ఎంఐఎం పార్టీకి దారాదత్తం చేసే ప్రయత్నం

**- కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 17 (వార్త వేదిక సూర్య):** రాజేంద్ర నగర్ నియోజకవర్గ పరిధిలోని జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద డివిజన్ల పునర్విభజన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం హిందూ వ్యతిరేక కుట్రలు చేస్తోందని ఆరోపిస్తూ బీజేపీ సమర శంఖం పూరించింది. బుధవారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో శివారు ప్రాంతాల మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేస్తూ 150 నుంచి 300 వార్డులుగా డెలిమిటేషన్ చేయడానికి ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌ను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. డెమొక్రటిక్, జియోగ్రాఫికల్ లేదా శాస్త్రీయ ప్రమాణాలు ఏమాత్రం పాటించకుండా వార్డుల పునర్విభజన జరుగుతోందని విమర్శించారు. రాజేంద్ర నగర్ నియోజకవర్గంలోని నర్సింగ్ మున్సిపాలిటీలో సుమారు 40 నుంచి 50 వేల ఓట్లు ఉన్న ప్రాంతాన్ని మూడు డివిజన్లుగా విభజించారని, అదే సమయంలో జీహెచ్ఎంసీ పరిధిలో సుమారు మూడు లక్షల ఓట్లు ఉన్న ప్రాంతాన్ని ఐదు డివిజన్ల నుంచి ఎందుకు పెంచారని పేర్కొన్నారు. శంషాబాద్ ప్రాంతాన్ని కేవలం రెండు డివిజన్లుగా మాత్రమే విభజించడం అన్యాయమని, చుట్టుపక్కల జలపల్లి మున్సిపాలిటీని కేవలం 50 వేల ఓట్లు ఉన్నప్పటికీ మూడు డివిజన్లుగా చేయడం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని ఆరోపించారు.

ఈ విధమైన డెలిమిటేషన్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం మహానగరాన్ని ఎంఐఎం పార్టీకి దారాదత్తం చేసే ప్రయత్నం చేస్తోందని, దారుస్సలాం కేంద్రంగా నిర్ణయాలు తీసుకుంటూ మజ్లిస్ పార్టీని బలపరచడమే లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఫైరయ్యారు. ప్రజల అభిప్రాయాలు, సూచనలు తీసుకోకుండా చేపట్టిన ఈ పునర్విభజన అశాస్త్రీయమైనదని అన్నారు. బీజేపీ డిమాండ్ చేస్తోందేమిటంటే జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజనపై తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, శాస్త్రీయ పద్ధతిలో, ప్రజలకు న్యాయం జరిగేలా డెలిమిటేషన్ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజేంద్ర నగర్ నియోజకవర్గం, శంషాబాద్ ప్రాంతాల్లో జరిగిన విభజనను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు.

స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు నిజంగా నియోజకవర్గ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే లక్షకు పైగా ఓట్లు ఉన్న శంషాబాద్ ప్రాంతాన్ని కేవలం రెండు డివిజన్లుగా విభజించడం ఎందుకని ప్రశ్నించారు. అలాగే శివరాంపల్లి ప్రాంతాన్ని సులేమాన్ నగర్ డివిజన్‌లో కలపడం ఆ ప్రాంత ప్రజలకు తీరని నష్టమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర నగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, గోల్కొండ జిల్లా ఇన్‌చార్జ్ వై. శ్రీధర్, రంగారెడ్డి జిల్లా కోశాధికారి కొండయ్య, అత్తాపూర్ కార్పొరేటర్ మొండ్రా సంగీత గౌరీశంకర్, అత్తాపూర్ డివిజన్, రాజేంద్ర నగర్ డివిజన్ అధ్యక్షులు విజయ్, డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్, బబ్లూ, శ్రీకాంత్ రెడ్డి, ఎన్ను శంకర్ రెడ్డి, నిఖిల్, రామారావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# ముత్తిరెడ్డిగూడెం సర్పంచ్‌గా బుడిగే బాలరాజు

**ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు**

**పార్టీలు ఎన్నికల వరకే.. గ్రామ అభివృద్ధి కోసం కలిసి పనిచేద్దాం**

**గ్రామంలో ఘనంగా విజయోత్సవ ర్యాలీ**

**2 వార్డులు సిపిఐ,ఒకటి ఇండిపెండెంట్, 2 బిఆర్ఎస్,5 కాంగ్రెస్ కైవసం**

**ఉప సర్పంచ్‌గా ఇండిపెండెంట్ (కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి) మంచాల వెంకన్న ఎన్నికయ్యారు**

**మోటకొండూరు, డిసెంబర్ 17 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగుడేం సర్పంచ్ సిపిఐ, సిపిఎం,బిజెపి బలపరచిన కాంగ్రెస్ అభ్యర్థి బుడిగే బాలరాజు 256 ఓట్ల మెజారిటీతో తమ తమ ప్రత్యర్థిపై విజయం సాధించగా గ్రామంలో కాంగ్రెస్, సిపిఐ , సిపిఎం, బీజేపీ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.గెలిచిన సర్పంచ్ అభ్యర్థికి గ్రామ ప్రజలు,యువత శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ బుడిగే బాలరాజు మాట్లాడుతూ నాకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.పార్టీలు ఎన్నికల వరకే గ్రామ అభివృద్ధి కోసం అందరం కలిసి పని చేద్దాం అని తెలిపారు.గ్రామా అభివృద్ధి కోసం కృషి చేస్తాను అన్నారు . గ్రామంలో మొత్తం 10 వార్డులు ఉండగా 1వ వార్డు దేవారాజు మల్లమ్మ (బి ఆర్ ఎస్), 2వ వార్డు మంచాల రాధమ్మ (సిపిఐ), 3వ వార్డు పంతుల రమణమ్మ (కాంగ్రెస్), 4వ వార్డు పిట్ల మచ్చగిరి (కాంగ్రెస్) ఏకగ్రీవం, 5వ వార్డు కొండపల్లి యాదగిరి (కాంగ్రెస్) ఏకగ్రీవం,6వ వార్డు మంచాల వెంకన్న (ఇండిపెండెంట్ – కాంగ్రెస్ రెబల్), 7వ వార్డు రాజబోయిన రంజిత్ (కాంగ్రెస్), 8వ వార్డు గాధగని వెంకన్న (బి ఆర్ ఎస్), 9వ వార్డు గుర్రాల నిర్మల (కాంగ్రెస్),10 వార్డు ఆదేపు నరేష్ (సిపిఐ) లు దక్కించుకున్నారు.మొత్తం 2 వార్డులు సిపిఐ,ఒకటి ఇండిపెండెంట్,2 బిఆర్ఎస్,5 కాంగ్రెస్ లు దక్కించుకోగా, ఉప సర్పంచ్ గా ఇండిపెండెంట్ (కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి) మంచాల వెంకన్న ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్,సిపిఐ, సిపిఎం, బీజేపీ నేతలు,గ్రామ ప్రజలు,యువత తదితరుల పాల్గొని సర్పంచ్ అభ్యర్థికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సిపిఐ గ్రామ శాఖ అధ్యక్షుడు పసుల నరసింహ ఆధ్వర్యంలో సిపిఐ శ్రేణులు సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించారు.







# మాతృమూర్తికి నివాళులర్పించిన టిఎస్‌సివి రాష్ట్ర అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి

**మునుగోడు, డిసెంబర్ 17 (వార్త వేదిక సూర్య):** మునుగోడు నియోజకవర్గంలోని సంస్థాన్ నారాయణపురం మల్లారెడ్డిగూడెం గ్రామంలో సొంత ఖర్చులతోనే మాతృమూర్తికి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన హైకోర్టు న్యాయవాది రెండవ వర్ధంతి సందర్భంగా శబరిమల యాత్ర పూర్తి చేసుకుని వచ్చిన వెంటనే పూలమాలలకు నివాళులు అర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా హైకోర్టు న్యాయవాది నరి స్వామి మాట్లాడుతూ దైవనుగ్రహంతో తల్లిదండ్రుల అనుగ్రహ పొలంతో శబరిమలైలోని అయ్యప్ప స్వామిని దర్శించుకోవడం చాలా సంతోషకరం అదేవిధంగా తల్లిదండ్రులు ఏ లోకంలో ఉన్నప్పటికీ వారి ఆశీస్సులు ఎప్పుడూ పిల్లలపై ఉంటాయి కాబట్టి రెండవ వర్ధంతి సందర్భంగా అమ్మవారి పాదాల వద్ద పూలమాలలు సమర్పించడం ఈ జన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు

ఈ తరం యువత తల్లిదండ్రులను గౌరవించడం ప్రథమ కర్తవ్యంగా ఉండాలని తెలియజేశారు నర్రి పున్నమ్మ నారాయణపురం మండలం ఎంపీటీసీగా, సేవలందించారు మల్లారెడ్డి గూడెంలో లేబర్ సంఘాలకు అనేక మహిళా సంఘాలకు నాయకత్వం వహించారు ఈ సందర్భంగా వారు ఆత్మ శాంతించాలని కోరుకుంటున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్వేల్ ఎంపీటీసీ 2 సభ్యులునరి భగవంతుయ్య, నర్రి నరసింహ,ఇసుక వ్యాపారం వేత్త నర్రి స్వామి, వెంకటేష్ బిందు మాధవ్, మర్రి ఋగ్వేద్ అనేకమంది సామాజిక సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు





# సకాలంలో ఓట్ల లెక్కింపు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ,డిసెంబర్ 17 (వార్త వేదిక సూర్య):** మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం నల్గొండ జిల్లా, దేవరకొండ డివిజన్ పరిధిలోని దేవరకొండ మండలం, తాటికల్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. పోలింగ్ కోసం చేసిన ఏర్పాట్లు,బ్యారికేడింగ్,ఓటింగ్ కంపార్ట్మెంట్లు,హెల్ప్ డెస్క్,ఫస్ట్ ఎయిడ్,తదితర ఏర్పాట్లు పరిశీలించి అప్పటివరకు పోలైన ఓట్లు,పోలింగ్ శాతం వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే మధ్యాహ్నం 2 గంటలకు ఎట్టి పరిస్థితులలో ఓట్ల లెక్కింపు ప్రారంభం కావాలని ,ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, కౌంటింగ్ ఏజెంట్లకు ముందే సమాచారం ఇచ్చారా ? అని ఆర్ ఓ ను అడిగి తెలుసుకున్నారు. మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న అన్ని కౌంటింగ్ కేంద్రాల పరిధిలో నిర్దేశించిన సమయం ప్రకారం మధ్యాహ్నం 2 గంటలకు ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం కావాలని, సాయంత్రం 5 లేదా 6 గంటల లోపు అన్నిచోట్ల కౌంటింగ్ పూర్తి చేసి ఫలితాలను ప్రకటించాలని డి పి ఓ ను ఆదేశించారు. ఫలితాల ప్రకటనలో జాప్యం చేయవద్దని ఆర్ ఓ లకుతెలిపారు .సమస్యాత్మక ప్రాంతాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని చెప్పారు.కౌంటింగ్ కేంద్రంలోకి ఎన్నికల విధులు నిర్వహించే వారు తప్ప ఇతరులెవ్వరిని అనుమతించవద్దని చెప్పారు.కౌంటింగ్,ఫలితాల వెల్లడి,అవసరమైతే రీకౌంటింగ్ నిర్ణయం పూర్తిగా స్టేజ్- 2 ఆర్ ఓ దేనని అన్నారు. కౌంటింగ్ సందర్భంగా ఎక్కడైనా శాంతి భద్రతల సమస్య తలెత్తితే వెంటనే పోలీస్ లకు తెలియజేయాలన్నారు.కౌంటింగ్ ప్రక్రియ మొత్తం సి సి టి వి ల పర్యవేక్షణలో చేయాలన్నారు.కౌంటింగ్ సరళిని తనతో పాటు,జిల్లా ఎన్నికల పరిశీలకులు,రాష్ట్ర ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు వెబ్ క్యాస్టింగ్ ద్వారా పర్యవేక్షించడం జరుగుందన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ,జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పీ సీఈవో శ్రీనివాసరావు, దేవరకొండ తహసిల్దార్ ,ఆర్ ఓ లు,తదితరులు ఉన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) నూతన కమిటీ ఎన్నిక

**నాంపల్లి, డిసెంబర్ 17 (వార్త వేదిక సూర్య):** నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం పసునూరు గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం(సిఐటయు)నూతన కమిటీ నాంపల్లి మండల భవన నిర్మాణ కార్మిక సంఘం(సిఐటియు) మండల అధ్యక్షులు రేవల్లి యాదయ్య సమక్షంలో నూతన కమిటీ వేయడం జరిగింది గ్రామ కమిటీ అధ్యక్షులు వాష్పాక గోవర్ధన్ ఉపాధ్యక్షులు జింకల వెంకటయ్య కార్యదర్శి గుర్రం ఆంజనేయులు సహాయ కార్యదర్శి సన్నాయిల వెంకటయ్య కోశాధికారి కాంసెట్టి శంకర్ మరియు కమిటీ మెంబర్లుగా శెట్టిపల్లి రామస్వామి లింగం యాదయ్య రెడ్డి మల్ల ముత్యాలులను ఎన్నుకోవడం జరిగింది.



# ఎంఐఎం పార్టీకి లబ్ధి చేకూర్చేందుకే ఈ కుట్ర

**- అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్**

**రాజేంద్రనగర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట బీజేపీ భారీ ధర్నా - ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం**

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 17 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన అశాస్త్రీయంగా, రాజకీయ దురుద్దేశంతో జరుగుతోందని నిరసిస్తూ బీజేపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం రాజేంద్రనగర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మైలార్ దేవ్ పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, గోల్కొండ – గోషామహల్ ఇన్‌చార్జ్ వై. శ్రీధర్, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ ఎన్. మల్లారెడ్డి హాజరయ్యారు.







ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హిందువులు అధికంగా నివసించే ప్రాంతాలను కావాలనే మైనార్టీ ప్రాంతాలతో కలిపి, ఎంఐఎం పార్టీకి రాజకీయంగా లబ్ధి చేకూర్చేలా డివిజన్ల మ్యాపింగ్ చేపట్టారని ఆరోపించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థులు సులభంగా గెలిచేలా తెరవెనుక చీకటి ఒప్పందాల ఫలితంగానే ఈ పునర్విభజన జరుగుతోందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా మైనార్టీ డివిజన్లను పెంచడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఈ అశాస్త్రీయ విభజనను తక్షణమే నిలిపివేసి, నిష్పక్షపాతంగా డివిజన్లను పునర్వ్యవస్థీకరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని బీజేపీ నాయకులు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొమురయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధాకర్, సాబాద విజయకుమార్, అడికే జనార్ధన్, వనిత దామోదర్ రెడ్డి, సరిత రెడ్డి, అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ ముంద్ర సంగీత, అంబిక, సొల్కర్ రెడ్డి, రాజు పహిల్వాన్, డివిజన్ల అధ్యక్షులు గోదా పాండు యాదవ్, సూర్ రెడ్డి, వినయ్ రెడ్డి, సులిగె వెంకటేష్, రామారావు, శ్రీకాంత్ రెడ్డి, చంద్రశేఖర్, వెంకట్ రెడ్డి, రావుల జగన్, రాజశేఖర్ రెడ్డి, నిఖిల్, మన్మోహన్ రెడ్డి, వెంకటరమణ, రాంబాబు, గడ్డం నవీన్

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**